
# ...And a High Cloud Ring of Mystery




Hovering like a giant's smoke ring, a great cloud appeared at sunset over Flagstaff, Ariz. last Feb. 28 and set off a continuing scientific mystery. Watchers struck by the cloud's odd shape and huge size, took pictures, like these four, at different times and from widely scattered locations in the state. Dr. James McDonald, a meteorologist at the Institute of Atmospheric Physics in Tucson, has been accumulating the pictures. Using them as the basis for trigonometric calculation, he has made a startling discovery that the cloud was at least 26 miles high and 30 miles across. "It is higher and bigger," he says, "than a cloud should be." The circle was too high to be made by a jet plane, and so far as Dr. McDonald can determine, there were no rockets, rocket planes or bombs being tested nearby that day. He hopes anyone else with pictures will lend them to him, for he would like some more clues about the cloud 26 miles up — no water droplets exist at that height to make a cloud.



5:10 P.M., N.E. OF PRESCOTT



6:15 P.M., N. OF PHOENIX




6:30 P.M., W.N.W. OF WINSLOW




కల్వరి ప్రింటర్స్, రాధిక టాకీస్ దగ్గర, వరంగల్. 9908863631

# Redemption is Over



# విమోచన సమాప్తమాయెను









లార్డ్ జీసస్ క్రైస్ట్

# విమోచన సమాప్తమాయెను [REDEMPTION IS OVER]

సహోదరుడు విలియం బ్రెన్‌హాం గారు అద్భుతకరమైన దేవుని ఆత్మ ద్వారా అనేక వాక్య ప్రత్యక్షతలు మనకు బయలుపరచాడు. (ఎఫేసి 4:30) "దేవుని పరిశుద్ధాత్మను దుఃఖపరచకుడి, విమోచనదినము వరకు ఆయనయందు మీరు ముద్రింపబడియున్నారు". విమోచకుడు వచ్చి, ఆయన తన స్థానాన్ని మనకు తెలియజేసాడు. విమోచన గ్రంథం మరియు గొఱ్ఱెపిల్ల జీవగ్రంథం, ఈ రెండు పేర్లు ఆయన యొక్క గ్రంథం.

ఎప్పుడైతే ముద్రలు విప్పబడ్డాయో, దేవుని పరిపూర్ణ వాక్యం బయలుపరచబడింది. ఆయన మధ్యవర్తిగా ఉన్నాడు, రక్షణకు మరియు ముద్రలకు ఎప్పుడైతే ఆయన సిలువలో మరణించాడో, ఆయన ఏడు ముద్రలు విప్పనీకి అర్హత కలిగిఉన్నాడు. ఆయన గొఱ్ఱెపిల్లగా ఉన్నాడు, యూదాగోత్రపు సింహంగా ఉన్నాడు, మరియు దేవుని వాక్యప్రత్యక్షతగా ఉన్నాడు. ఎప్పుడైతే క్రీస్తు తన మధ్యవర్తిత్వాన్ని నెరవేర్చాడో, ఆయన సర్వాధికారియైన దేవుడుగా ఉన్నాడు.

సంఘకాలాల ద్వారా వాక్యపరిచర్య గుర్తించబడుతుంది. ఎందుకనగా బైబిల్‌గ్రంథం ముద్రించబడింది, తిరిగి పరిశుద్ధాత్మ ద్వారా ఆ గ్రంథం తన ఆత్మ గల ప్రవక్తల ద్వారా బోధించబడుతుంది. క్రీస్తు రక్తంలో కడుగబడి, ఆయన శరీరంతో వధువుగా అభివృద్ధి చెందాలి (1కొరింథి 13:10) "పరిపూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణముకానికి నిరర్ధకమగును". చివరి పరిశుద్ధుడు ఈ వర్తమానం తెలుసుకొని ఎత్తబడిన తర్వాత, విమోచన సమాప్తమవుతుంది. తర్వాత ఇశ్రాయేలులో ఉన్న 1,44,000 మంది ఎన్నిక చేయబడిన ఇశ్రాయేలీయులు, తమ యొక్క వర్తమానం తెలుసుకుంటారు.

1963లో ముద్రలు విప్పబడ్డాయి (ప్రకటన 4:5; 10:1-7). దేవుని విమోచన గ్రంథం ఆదాము నుండి చివరి పరిశుద్ధుని వరకు, దేవుడు విమోచించిన పేర్లు ఆ జీవిగ్రంథంలో ఉన్నాయి. మరియు 1,44,000 మంది ఇశ్రాయేలు



సేవకుల పేర్లు కూడా అందులో ఉన్నాయి. మొదటి ఆదాము దేవుని వదిలిపెట్టాడు, చివరి వధువైన మనము యేసుక్రీస్తు ద్వారా ఎత్తబడతాము.

కైను సంబంధీకులందరు ఆదాము సంతానానికి చెందినవారు కారు, మరియు దీని ద్వారా వారి పేర్లు జీవగ్రంథంలో వ్రాయబడిలేదు.

వాక్య విమోచన అనగా, తిరిగి దేవుని యొద్దకు తిరిగి వచ్చుట. సర్పసంతానమైన కైనుకు దేవుని వాక్య సంబంధమైన ఆలోచనలు అతనికి రాలేదు. ఈ కాలానికి ఇవ్వబడిన జ్ఞానులు, శాస్త్రులు, గొప్ప మేధావులు కూడా సర్పసంతానమై ఉన్నారు.

కైను మరియు అతని వంశము యొక్క సంతానము, దేవుని గొఱ్ఱెపిల్ల జీవిగ్రంథంలో లేవు.

కైన జీవగ్రంథంలో అతని పేరులేదు, దేవుడు తన చిత్తప్రకారము, ఒకరిపేరు వ్రాయగలుగుతారు, ఒకరిపేరు తీసివేయగలుగుతారు (ఆది 10:15-19)

దేవుడు గొప్ప వరదలతో కైను సంతానాన్ని నిర్మూలం చేసాడు (ఆది 6:1-4; మత్తయి 24:37) దేవుడు జీవానికి, మరియు మరణానికి మధ్య అనేక విధమైన సంస్కృతులను విధించాడు (ఆది 1:11; యోహాను 6:63; ప్రకటన 22:ఔ18-19) దేవుడు తన యొక్క ప్రజల దేశాన్ని ప్రత్యేకపరచాడు (ద్వితి 32:8; ఆదికాండం 3:15).

ఎవ్వరైతే ప్రేమగలిగిన యేసుక్రీస్తు నామములో బాప్తీస్మము పొందుకుంటారో, వారికి రక్షణ మరియు తిరిగి జన్మించిన అనుభవము పొందుకుంటారు. తల్లి గర్భంలో జన్మించిన ప్రతి ఒక్కరు రక్షణ పొందుకుంటారు. కాని, యేసుక్రీస్తు నీటి మూలంగా, మరియు ఆత్మమూలంగా తిరిగి జన్మించాలని ఆయన ఆజ్ఞాపించారు (ప్రకటన 17:8) యేసుక్రీస్తు రక్తసంబంధీకుడైన విమోచకుడై ఉన్నాడు. ఇప్పుడు శరీరంలో ఉన్న ప్రతీ మానవునికి ఆయన రక్షకుడై ఉన్నాడు (యోహాను 1:29; 1యోహాను 2:2; రోమా 1:19-20).

దేవుడు దీర్ఘకాలికమైన ఆయన యొక్క కృపతో ఆదాము వంశావలిని నిర్మూలించక, ఆశీర్వదించి అభివృద్ధి పరచారు. పాపులను క్షమించాడు, నీతిమంతులను పరిశుద్ధులుగా మార్చారు, వాక్యముతో అలంకరించి తన వధువుగా మార్చారు.

ఎవరి పేర్లైతే గొర్రెపిల్ల జీవగ్రంథంలో పేర్లు వ్రాయబడ్డాయో, వారు రక్షించబడతారు. వారు శ్రేష్ఠమైన పునరుత్థానమును పొందుకుంటారు మరియు తీర్పునుంచి తప్పించబడి నిత్యజీవానికి వారసులవుతారు.

దేవుడు రక్షణ ద్వారా నీతికరణ మరియు ఆత్మ ద్వారా శుద్ధీకరణ అనుగ్రహించి, ఆయన కృప ద్వారా మరియు విశ్వాసం ద్వారా ఆయన ఆత్మీయ రక్షణను యేసుక్రీస్తు ద్వారా రుజువు పరచారు, మరియు నీ స్థానాన్ని దేవుని వాక్యంలో గుర్తించి, క్రీస్తు కొరకు వ్రాయబడిన పత్రికల్లాగా జీవించాలి.

పరిశుద్ధాత్మ బాప్తీస్మము పొందుకున్న తర్వాత దేవుని నిజమైన స్వరాన్ని గుర్తించగలుగుతాం, ఆయన వాక్యం యొక్క క్రియలలో జీవిస్తాము మరియు నీ దినము యొక్క వర్తమానాన్ని నీవు గుర్తించగలుగుతావు. నీవే వ్రాయబడిన దేవుని పత్రికలాగా ఉంటావు (1యోహాను 1:7). “అయితే ఆయన వెలుగులోనున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల, మనము అన్యోన్యసహవాసము గలవారమై యుందుము; అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము ప్రతి పాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును”.

యేసుక్రీస్తు బోధించాడు – తిరిగి జన్మించడం ద్వారా నిజమైన రుజువు ఏదనగా – పరిశుద్ధాత్మ నీకు మార్గదర్శిగా ఉండి సత్యప్రత్యక్షతలోనికి ఈరోజు మనల్ని నడిపిస్తారు. నీవు నీ ఆలోచనలతో దేవుని వాక్యాన్ని నిర్మించడం కాదు గాని, పరిశుద్ధాత్మతో, దేవుని ఆలోచనలతో నీ ఆలోచనతో దేవుని వాక్యానుసారముగా నూతన జన్మ కలిగి ఉండాలి (యోహాను 16:13–14).

క్రొత్త నిబంధన యొక్క గురుతు తిరిగి జన్మించడం తిరిగి యేసుక్రీస్తులో



జీవించడం మరియు పరిశుద్ధాత్మ తెలియజేస్తున్న ప్రతీ వాక్యము దేవుని చేత ఎన్నుకొనబడిన వధువు నెరవేరుస్తుంది (అపో.కార్యములు 2:66; 4:4; 10:44–48; రోమా 10:14–18; ప్రకటన 2:7).

ఎప్పుడైతే యేసుక్రీస్తు మరణించారో, ఆయన యొక్క ఆత్మ పరిశుద్ధాత్మ ఏకమైయుండి, మహిమాశరీరం కలిగిఉన్నారు. మూడు దినములు ఆయన ఆత్మ పాతాళమునకు వెళ్ళి మృతులకు సువార్త ప్రకటించారు. మూడవ దినమందు ఆయన సజీవునిగా లేచాడు. మగ్దలేనే మరియు ఆయనయొద్దకు వచ్చినప్పుడు ఆయనను ముట్టుకోవద్దని అన్నారు. ఎందుకంటే నేనింక మహిమపరచవలసినదని అన్నారు. యేసుక్రీస్తు కనబడుతున్నాడు కాని, ఆయన రూపము మహిమారూపమై యున్నది (యోహాను 20:11–18)

యేసుక్రీస్తు మరణాన్ని ఆయన స్వాధీనపరచుకొని నిత్యజీవాన్ని మనకు అనుగ్రహించాడు, శ్రేష్ఠమైన పునరుత్థానము ద్వారా ఆయన మహిమపరచబడి, ఆయన నలభైరోజులు యెరుషలేములో సంచరించాడు (ఎఫెసి 4:8; మత్తయి 27:52–53). మొదటి పునరుత్థానము నుండి చివరి పునరుత్థానము వరకు దేవుని యొక్క ప్రజలు ఆయన ఆలయముగా నిర్మించబడుతున్నారు. పరిశుద్ధాత్మ ద్వారా ఆయన శరీరంలో నిత్యము ఆయన జీవిస్తారు (మత్తయి 11:25–30; అపో.కార్య 7:48–50; ఎఫెసి 2:21–22; హెబ్రి 10:5; ప్రకటన 21:3).

దానియేలు మరియు యోహానులకు, దేవుడు ఏమని ఆజ్ఞాపించాడంటే దర్శనములు మరియు ప్రవచనముల ద్వారా అంత్యకాలము వరకు దేవుని ముద్రలను ముద్రించండి అని తెలియజేసారు. వాక్యమైయున్న తన ప్రజలకు లేక తన వధువుకు తన మర్మాలను బయలుపరచారు (దానియేలు 12:4–9; ప్రకటన 10:1–4). పరిశుద్ధాత్మ వచ్చిన దేవుని కుమారునిగా మనకు న్యాయవాదిగా ఉంచాడు. మన పక్షమును ఆయన విజ్ఞాపనకర్తగా ఉన్నాడు, మరియు ఆయన మన పక్షమున ఉండి ఏడుముద్రలు విప్పారు.

దేవునికి ప్రజలకు క్రీస్తు మధ్యవర్తియై ఉన్నాడు, మనకు న్యాయవాదియై

ఉన్నాడు, మరియు అనువాదికుడై యున్నాడు. ఆయన సొంత రక్తానికి ఆయనే నూతన నిబంధనై ఉన్నాడు, దేవునికి మరియు ఆయన ఏర్పాటుచేసుకున్న ప్రజలకు ఆయన నిబంధనై ఉన్నాడు (ప్రకటన 1:5) ఆయన పెంతెకోస్తు అను పండుగ దినము నుండి పరిశుద్ధాత్మ ద్వారా అనేక కార్యములు చేయుచున్నాడు, ఎందుకనగా, దేవుడు, తన ప్రజలకు తనయొక్క పరలోక శాంతి సమాధానాలను అనుగ్రహించాడు.

క్రీస్తు మధ్యవర్తియై ఉన్నాడు, కేవలం ఎన్నిక చేయబడిన వారికి మాత్రమే, కాని పాపులకు దుష్టులకు కాదు. దేవుని జ్ఞానం మరియు దయాసంకల్పం ద్వారా ఏర్పాటు చేసుకున్న వారికి మాత్రమే మధ్యవర్తియై ఉన్నాడు. ఎవ్వరైతే వాక్యములో మరియు ఆయన శరీరంలో భాగమై ఉన్నారో, ఆయన వారికి మధ్యవర్తియై ఉన్నాడు, కాని లోకస్తులకు కాదు, కేవలం తన ప్రియమైన వాక్యపు వధువుకు మాత్రమే.

అహరోను క్రీస్తుకు సాదృశ్యమై ఉన్నాడు. ఆయన ప్రధాన యాజకుడై ఉన్నాడు, కేవలం దేవుని చేత ఏర్పర్చబడిన వారికి మరియు యెహోవా ఇలాగు సెలవిచ్చుచున్నాడు అనువారికి మరియు మోషేకు సాదృశ్యంగా ఉన్నాడు. ఆయన ఐగుప్తీయులకు సాదృశ్యంగా లేడు కాని, క్రీస్తుకు మాత్రమే సాదృశ్యంగా ఉన్నాడు. ఇశ్రాయేలీయులు సముద్రంలో నీటి ద్వారా, మరియు అగ్నిస్తంభము క్రింద బాప్తీస్మము పొందియున్నారు.

దేవుడు తన యొక్క వాక్యాన్ని తన ప్రత్యక్షతలను ఒకేసారి అర్థం చేసుకుంటాడని, లేక గ్రహిస్తారని అనుకోడు. ఆయన కొద్దికొద్దిగా తనయొక్క ప్రత్యక్షతలను పరిశుద్ధులకు బయలుపరుస్తారు. దేవుడు సంఘకాలాల ద్వారా క్రీస్తు అనే శరీరంలో పనిచేస్తున్నాడు. ఆయన మొదట, పాత నిబంధనలో అబ్రహాముతో నిబంధన చేసాడు, మరియు క్రొత్త నిబంధనలో పౌలు ప్రవక్త ద్వారా తన కార్యాన్ని నెరవేర్చారు. ఆయన యొక్క ప్రవక్తల ద్వారా దేవుడు తన రహస్యాలను బయలుపరచారు (1పేతురు 1:10-13).



ఈ రోజు క్రైస్తవ సంఘశాఖలలో ప్రజలు అనేకులుగా చేర్చబడుతున్నారు, తమకు తాముగా చేరుతున్నారు. కాని, దేవుడు వీరిని ఏర్పాటు చేసుకోలేదు. లవోదికయ సంఘం గ్రుడ్డితనంలో ఉన్నారు. సంఘశాఖలలో మనుష్యులు కల్పించిన పద్ధతులలో దేవున్ని వ్యర్థముగా ఆరాధిస్తున్నారు. 325ఎడిలో మొదటి నైసియా కౌన్సిల్ సభ జరిగింది. రోమన్ కాథలిక్ సంఘం వారు ముగ్గురు దేవుళ్ళను మరియు త్రిత్త్వములో బాప్తీస్మము అని అనేక తప్పుడు సిద్ధాంతములను వాక్యములో లేనివాటిని బోధిస్తున్నారు. కాని ప్రవక్త ద్వారా, దేవుడు తిరగి మనల్ని అపోస్తలుల బోధయందు నడిపిస్తున్నాడు.

సంఘకాలంలో ఉన్న ప్రజలు తన యొక్క వాక్యాన్ని సరిగ్గా అర్థం చేసుకోలేదు. దేవుడు మనల్ని తన ప్రత్యక్షతలను బయలుపరచాడు, మరియు మనం వాక్యంతో నిలిచి, ఆయన వాక్యంగా మార్చబడి, వధువుగా ఎత్తబడాలి. తర్వాత దేవుడు, ఇశ్రాయేలులో ఎన్నుకొనబడిన వారికి 1,44,000 మందిని రక్షించారు. యేసుక్రీస్తు ఆరోహణమైన తర్వాత, ఆయన యొక్క శరీరము బలిపీఠము పై అన్ని ఏడు సంఘకాలాలో పెట్టబడింది. ఆయన కృపా సింహాసనమునందు ఆయన ఆసీనమైతారు. అప్పుడు చివరి గొఱ్ఱెపిల్ల, దేవుని వాక్యంగా మార్చబడి, సదాకాలం ఆయనతో నివసిస్తాడు.

దేవుని చివరి గొఱ్ఱెపిల్ల యేసుక్రీస్తులోనికి బాప్తీస్మము తీసుకున్న తర్వాత ఏడు సంఘకాలాలు ముగించబడతాయి. మనకు ఏడు సంఘకాలాలు ఉన్నాయి, మరియు దేవుడు ఏడుగురు వర్తమానికులను ఇచ్చారు. వారు ఎవరనగా పౌలు, ఐరేనియస్, మార్టిన్, కొలంబా, లూథర్, వెస్లి మరియు బ్రెన్‌హాం గారు. వీరి ద్వారా వచ్చిన దేవుని వర్తమానాలు ముగించబడిన తర్వాత, క్రీస్తు యొక్క దేవుని వాక్యమర్మం ముగించబడుతుంది (ప్రకటన 4:5). “ఆ సింహాసనములో నుండి మెరుపులును, ధ్వనులును, ఉరుములును బయలుదేరుచున్నవి మరియు ఆ సింహాసనము ఏదుట ఏడు దీపములు ప్రజ్వలించుచున్నవి. అవి దేవుని ఏడు ఆత్మలు”.

సంఘకాలములలో, క్రీస్తును గుర్తించిన తర్వాత, వధువు ఎత్తబడే విశ్వాసాన్ని పొందుకుంటుంది. కేవలం దేవుని బైబిల్ గ్రంథంలో ఉన్న ప్రతి మాటలను నమ్మడం వలన, వధువు బలమైన విశ్వాసం పొందుకుంటుంది. అప్పుడు, వధువు సంపూర్ణ వాక్యంగా మార్చబడుతుంది. దేవుని సమస్త వాక్య మర్మములు, కేవలము ఆయన ఏర్పాటు చేసుకున్న వాక్యపు వధువుకు మాత్రమే బయలుపరుస్తారు (ప్రకటన 10:7). "ఏడవ దూత పలుకు దినములలో, అతడు బూర ఊదబోవుచుండగా, దేవుడు తన దాసులగు ప్రవక్తలకు తెలిపిన సువార్త ప్రకారము దేవుని మర్మము సమాప్తమగునని చెప్పెను".

దేవుడు తనను తాను, మరియు తన రక్షణను అన్యులకు బయలుపరుచుకున్నారు. వారు తిరిగి జన్మించే విధంగా అపోస్తలుల ద్వారా తన వాక్యాన్ని అందించారు. పరిపూర్ణమైన తన వాక్యమర్మమును, ఏడుముద్రలను మరియు ఏడు సంఘ కాలాలను బయలుపరచారు. పరిశుద్ధాత్మ బాప్తీస్మమును బయలుపరచారు. తిరిగి అపోస్తలుల బోధలను పునరుద్ధరించాడు. మనం మరియు ప్రవక్తలు అందరము క్రీస్తు యేసు అనే మూలరాయిని కలుసుకొనబోతున్నాము (మలాకి 4:5; ప్రకటన 10:7).

ముద్రలు ముద్రించబడిన తర్వాత, విశ్వాసుల యొక్క జీవితాలు, క్రియలు మరియు వారి సమస్త బ్రతుకు అందులో ఉన్నాయి. మనము విశ్వాసం ద్వారా మన జీవితం దేవునిలో ఉందని తెలుసుకున్నాము. ఏడు సంఘకాలాలను, ఏడు ముద్రలను దేవుడు బయలుపరచినప్పుడు, మనం సమస్త పరిశుద్ధులలో ఏకమౌతాం (1కొరింథి 13:10). "పూర్ణమైనది వచ్చినప్పుడు పూర్ణము కానిది నిరర్ధకమగును".

దేవుని వాక్యము, ఆత్మ ద్వారా విశ్వాసం ద్వారా మనము అర్థం చేసుకుంటున్నాము. మనము ఈ కాలానికి వ్రాయబడిన పత్రికలమైయున్నాము. దేవుని పరిశుద్ధాత్మ, దేవునికి మరియు ఇప్పుడున్న తన ప్రజల మధ్య పనిచేస్తున్నాడు (IIపేతురు 1:1-12). ఒక పరిపూర్ణ మానవుని యొక్క స్వరూపములో ఆయన



పనిచేస్తున్నారు. సద్గుణము, జ్ఞానముపై ఆధారపడి, దేవుడు మన శరీరాలను క్రీస్తు సంపూర్ణ పరిపూర్ణతలోనికి నడిపిస్తున్నాడు. దేవుడు ఈ శరీరాలను క్రీస్తు స్వరూపమందు మారుస్తున్నారు. ప్రవక్తి విలియం బ్రెన్హాం గారు ఈ విధంగా అన్నారు. దేవుడు తన ప్రజలకు పరిశుద్ధాత్మ అనే "గురుతు"ను ఇచ్చి తన స్వంత ప్రేమతో పాటు నిత్యజీవము **"ZOE"** "జో" అనగా దేవుని యొక్క సొంత జీవముతో నడిపిస్తాడు అని అర్థం. క్రీస్తు యేసనే మూలరాయి యొద్దకు తన భార్య లేక వధువును నడిపిస్తున్నాడు.

దేవుని విశ్వాసి పాపము చేయడు (యోహాను 5:24). "నా మాట విని నన్ను పంపినవానియందు విశ్వాసముంచువాడు నిత్యజీవము గలవాడు; వాడు తీర్పులోనికి రాక మరణములోనుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చయముగా చెప్పుచున్నాను".

(అపోస్తలుల కార్యములు 2:38). "పేతురు మీ మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తీస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు".

నిబంధన చేసుకున్న తర్వాతనే గురుతు కనబడుతుంది.

పత్మాసు ద్వీపములో ఉన్న యోహానుకు ఆ పెద్దలు ఈ విధంగా సలహా ఇచ్చారు. యోహాను, ఏడ్వకుము, గొఱ్ఱెపిల్ల లోకాన్ని తన రక్తముతో విమోచించిన గొఱ్ఱెపిల్ల అయిన యేసుక్రీస్తు, ముద్రలను విప్పుటకు అర్హతను కలిగి ఉన్నాడు. (ప్రకటన 5:5). "ఆ పెద్దలలో ఒకడు, ఏడువకుము; ఇదిగో దావీదుకు చిగురైనా యూదా గోత్రపు సింహము ఏడు ముద్రలను తీసి ఆ గ్రంథమును విప్పుటకు జయము పొందెనని నాతో చెప్పెను".

ఎప్పుడైతే దేవుని గొఱ్ఱెపిల్ల సమర్పణ రక్తము, దేవుని సింహాసనము నుంచి తొలగించబడుతుందో, అప్పుడు దేవుని కృప తొలగించబడుతుంది. కృప తొలగించబడిన తర్వాత, దేవుడు తీర్పుతీర్చేవానిగా ఆసీనుడైతారు. అప్పుడు

పరిశుద్ధులకు నిత్య పునరుత్థానము, అవిశ్వాసులకు నిత్య నరకము ఉంటుంది.

కృప తొలగించబడిన తర్వాత, క్రీస్తు ఇక మనకు మధ్యవర్తిగా ఉండడు, కాని అప్పుడు తీర్పుతీర్చేవానిగా ఉంటాడు. అప్పుడు ఆయన వాక్య వధువు ఆయనతో కూడా ఉంటుంది (యూదా 1:14-15). తర్వాత దేవుడు 1,44,000 మంది ఇశ్రాయేలీయులను రక్షిస్తాడు (ప్రకటన 19:11-15).

దేవుడు ఏర్పర్చుకొనిన వారికి ఎప్పుడు మధ్యవర్తిగా లేడు, కాని ఏర్పర్చుకొనినవారికి మధ్యవర్తిగా ఉన్నాడు. అనాధికాలం గొఱ్ఱెపిల్ల జీవగ్రంథములో పేర్లు ఉన్నవారికి దేవుడు మధ్యవర్తిగా ఉన్నాడు.

ప్రకటన 8:1 "ఆయన ఏడవ ముద్రను విప్పినప్పుడు పరలోకమందు ఇంచుమించు అరగంటసేపు నిశబ్ధముగా ఉండెను. ఈ అరగంట నిశ్శబ్ధమేమనగా, భూమిమీద ఏడుగురు వ్యక్తులు దేవుని వాక్యమనే బూరను ఊదుతు ప్రకటిస్తున్నారు, గనుక పరలోకములో అరగంట నిశ్శబ్దమైనది.

1దెస్సలోనిక 4:14 "యేసు మృతిపొంది తిరిగి లేచెనని మనము నమ్మినయెడల, అదే ప్రకారము యేసునందు నిద్రించిన వారిని దేవుడాయనతో కూడ వెంటబెట్టుకొని వచ్చును".

యూదా 1:14 "ఆదాము మొదలుకొని యేడవవాడైన హనోకు కూడా వీరిని గూర్చి ప్రవచించి ఇట్లనెనె. ఇదిగో అందరికిని తీర్పుతీర్చుటకును వారిలో భక్తిహీనులందరును భక్తిహీనముగా చేసిన వారి భక్తిహీన క్రియలన్నిటిని గూర్చియు భక్తిహీనులైన పాపులు తనకు విరోధముగా చెప్పిన కఠినమైన మాటలన్నిటిని గూర్చియు వారిని ఒప్పించుటకును, ప్రభువు తన వేవేల పరిశుద్ధుల పరివారముతో వచ్చెను".

"అబ్రహాము అనగా అన్యులకు లేక అన్యజనులకు తండ్రియై ఉన్నాడు. మార్క్ 13:10 "సకల జనములకు సువార్త ముందుగా ప్రకటింపబడవలెను". తన వధువును వాక్యముతో దేవుడు ఏర్పాటు చేసుకొని, వాక్యముగా మారుస్తారుస



తర్వాత శేషించబడిన 1,44,000 మంది ఇశ్రాయేలీయులను, దేవుడు రక్షిస్తారు (ఆమోసు 9:11-12; అపోస్తలుల కార్యములు 15:14-17; యేషయా 45:21-22).

ప్రస్తుతం ప్రభువైన యేసుక్రీస్తు, తన అంత్యకాల వధువును ఈలోక సంఘ సిద్ధాంతముల నుంచి వేరుపరచి ప్రత్యక్షత గ్రంథం ఇచ్చి అనగా విమోచన గ్రంథం అనుగ్రహించి గొఱ్ఱెపిల్ల పెళ్లివిందుకు తన వధువును తీసుకొని వెళ్తాడు. ఇశ్రాయేలు 1,44,000 మందిని దేవుడు తిరిగి రక్షిస్తాడు. అప్పుడు వధువును భూమిమీదికి వెయ్యేండ్ల పరిపాలనకు తిరగి తీసుకొని వస్తాడు. దుష్టులు నీతిమంతుల పాదముల క్రింద ధూళివలె త్రొక్కబడుతారు (మలాకి 4:1-3). "ఏలయనగా, నియమింపబడిన దినము వచ్చుచున్నది, కొలిమి కాలునట్లు అది కాలును; గర్విష్టులందరును, దుర్మార్గులందరును కొయ్యకాలువలె ఉందురు. వారిలో ఒకనికి వేరైనను చిగురైనను లేకుండ, రాబోవు దినము అందరిని కాల్చివేయునని సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు. అయితే నా నామమందు భయభక్తులుగలవారగు మీకు నీతిసూర్యుడు ఉదయించును; అతని రెక్కలు ఆరోగ్యము కలుగజేయును గనుక మీరు బయలుదేరి క్రొవ్విన దూడలు గంతులువేయునట్లు గంతులువేయుదురు. నేను నియమింపబోవు దినమున దుర్మార్గులు మీ పాదముల క్రింద ధూళివలె ఉందురు. మీరువారిని అణగద్రొక్కుదురని "సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు".

అంత్యకాల వధువు మరియు 1,44,000 మంది ఇశ్రాయేలీయులు, కల్వరిలో క్రీస్తు ద్వారా విమోచించబడినవారు.

ఈ కాలానికి ఇవ్వబడిన దేవుని వాక్యవధువు.

"యెహోవా ఈలాగు సెలవిచ్చుచున్నాడు" అనే వాక్యాన్ని కలిగి ఉంటుంది.